బ్రిడ్జి మీద శవాలు

ఎమ్.వి.వి. సత్యనారాయణ

"చెప్పండి!" అన్నాడు డిటెక్టివ్ శిరీష్ కుర్చీలో ముందుకు వాలి.

"నా పేరు రాయుడు, రాయుడూ సేవింగ్ సిండికేట్ గురించి మీరు వినే వుంటారు. ఈ అమ్మాయి నా కూతురు శ్యామల" అన్నాడు రాయుడు.

నమస్కార ప్రతి నమస్కారాలయాయి.

"మీరు వచ్చిన పనేమిటి?" అడిగాడు శిరీష్.

"మా తమ్ముడు గంగరాజును వెతికిపెట్టాలి."

"అతడి వయసు?"

"నలభై సంవత్సరాలు!"

శిరీష్ విడ్డూరంగా చూశాడు.

"కావాలని దాక్కున్నవాడిని ఎలా వెతకడం?"

"ఇల్లు వొదిలిపెట్టి పది సంవత్సరాలయింది."

"అబ్సర్డ్! పదేళ్ళనాడు కావాలని ఇంట్లోంచి పారిపోయాడు. ముప్ఫయి సంవత్సరాల యువకుడు! ఈ

పదేళ్ళా ఏం చేశారు?"

"వస్తాడని ఎదురు చూశాను."

శిరీష్ కుర్చీలో వెనక్కి వాలాడు.

"మరి ఇపుడు ఎందుకు తొందరపడుతున్నారు?"

"వాడు కలలోకి వస్తున్నాడు!"

"ఎప్పటినుండి?"

శిరీష్‌కి చిరాకుగా వుంది. తనను బయటకుపోకుండా ఫోన్ చేసి ఆపాడు రాయుడు. తాను వివరాలడగకుండా అపాయింట్ మెంట్ ఇచ్చాడు.

తీరా చూస్తే పదేళ్ళనాటి యువకుడి ఆరాతీయడం!

ఫలితం దక్కే పరిశోధన కాదు.

"నాలుగు రోజులనుండి!"

"కల గురించి పూర్తిగా చెప్పండి!"

"నేను కారులో వెళ్తుంటాను. వాడు నాకు ఎక్కడో కనిపిస్తాడు."

"అన్నయ్యా!" అంటాడు గంగరాజు.

"నేను కారు ఆపుతాను. వాడు డోర్ ప్రక్కన ఆగుతాడు. అచ్చగా వాడు ఇంట్లోంచి వెళ్ళేటప్పుడు ఎలా వున్నాడో అలాగే వుంటాడు. అవే దుస్తులు!"

"నువ్వెక్కడ వున్నావు?" అడుగుతాను నేను.

"నీ టేబులు సొరుగులో...." వాడు పారిపోతాడు.

"మెలకువ వచ్చేటప్పటికి నేను మంచం మీద వుంటాను" ఆగాడు రాయుడు.

"చిత్రంగా వుంది కల!" అన్నాడు శిరీష్.

"అవునండి. మెలకువ రాగానే నేను టేబులువద్దకు వెళ్ళాను!" రాయుడు ఆగాడు.

ఉద్రేకంతో అతడి నరాలు అదురుతున్నాయి.

మనిషి మెల్లగా వణుకుతున్నాడు.

శిరీష్ కాలింగ్ బెల్ నొక్కాడు.

సునీత కాఫీలు తెచ్చింది.

"థాంక్స్!" అన్నాడు రాయుడు. కాఫీ తాగి నిట్టూర్చాడు. జేబులోంచి సిగరెట్ పాకెట్ తీశాడు. 555 సిగరెట్స్.

శిరీష్‌కి ఆఫర్ చేయబోయాడు.

శిరీష్ తల అడ్డంగా త్రిప్పాడు.

రాయుడు సిగరెట్ ముట్టించాడు. "టేబులు సొరుగులో ఫోటోలు వున్నాయి. ఇంటి నుండి వెళ్ళిపోయినప్పటి ఫోటోలో గంగరాజు ఉన్నాడు. తర్వాతి ఫోటోలలో క్రమంగా అతడి రూపం మారివుంది."

"అంటే ఇప్పుడు గంగరాజు తిరిగివస్తే మీరు గుర్తుపట్టగలరా?"

"అవును. అతడి రూపం చాల స్పష్టంగా చూశాను!"

"ఫోటోలు తెచ్చారా?"

"ఉదయం లేచి చూస్తే ఫోటోలు లేవు!"

శిరీష్ పెదిమలు బిగించి చూశాడు. రాయుడు కథనం మొత్తంమీద విచిత్రంగా వుంది. తమ్ముడిమీది భ్రాంతితో అతడి మతి చలించి వుండాలి!

"ఫోటోలేమవుతాయి?"

"ప్చ్...."

"మీరు నిద్రలేవడమూ, సొరుగు లాగి ఫోటోలు చూడటమూ కూడా కలలోని భాగాలే అయివుంటాయి!"

రాయుడు తల అడ్డంగా త్రిప్పాడు.

"ఫోటోలు చూశాక నేను సిగరెట్ కాల్చాను. అది టేబులుమీద పీకగా పడివుంది!"

"ఆ రాత్రి కాల్చిన సిగరెట్టును ఫోటోలు చూశాక కాల్చినట్టు భ్రమపడి వుంటారు!"

చంటి పిల్లాడిని చూచినట్టు శిరీష్‌ను చూశాడు రాయుడు.

"ఆల్ రైట్! ఇలా ఎన్ని రోజులు జరిగింది?"

"మొత్తం నాలుగు రోజులుగా!"

శిరీష్ అతడిని పరీక్షగా చూశాడు. తెల్లటి చలువ కళ్ళద్దాలు పెట్టుకున్నాడు. రాయుడి చూపులు నిష్కల్మషంగా వున్నాయి. అతడికి యాభై సంవత్సరాలుంటాయి. నెరిసిన ముందు జుత్తూ, చెంపలూ, కళ్ళకి చలువ కళ్ళద్దాలూ, తెల్ల కమీజూ, గ్లాస్కో పంచె, మెడలో ఉత్తరీయం.... రాయుడిగారిని పెద్దమనుషుల జాబితాలో నిలబెడతాయి.

శిరీష్ నిట్టూర్చాడు.

రాయుడులాంటి పెద్దమనిషికి తనతో పనిగట్టుకుని జోక్ చేయవలసిన పనిలేదు.

"ఆల్ రైట్! మీ అమ్మాయి ఈ విషయంలో ఏమైనా చెబుతోందా?" శిరీష్ తల త్రిప్పి శ్యామలను చూశాడు.

శ్యామల తల వొంచుకుంది. "మా నాన్నగారు చెప్పిన విషయాలు నాలుగు రోజులుగా వారి నోట వింటోన్న విషయాలే! అవి కేవలం భ్రమపడి చెప్పే విషయాలు మాత్రంగావు!"

"మీతో బాటు ఇంట్లో వుండేది ఇంకా ఎవరు?"

"చెల్లెలు భాగ్యలక్ష్మి!" రాయుడు కళ్ళు తుడుచుకున్నాడు "ఆమె బాల వితంతువు. నా దగ్గరే వుంటోంది!"

"అంటే గంగరాజు తర్వాత పుట్టిన అమ్మాయా?"

"అవును. ఆమెకు 38 సంవత్సరాలుంటాయి."

"మీ తమ్ముడిని వెతికి మీకు ఒప్పగిస్తే ఏంచేస్తారు?"

"నాతో సమానంగా చూసుకుంటాను! ఆస్తి పంచుతాను?"

డిటెక్టివ్ శరీఫ్ తల వంకించాడు.

రాయుడు తన కమీజు జేబులోంచి చెక్కు బుక్ తీశాడు.

"అంకె ఎంత వేయమంటారు?"

"పదివేలు!"

"థాంక్యూ" చెక్కు నింపబోయాడు రాయుడు.

"గంగరాజును వొప్పగించలేకపోతే.... ఖర్చులుపోను మిగతా సొమ్ము రిటర్న్ చేస్తాను."

"సొమ్ము రిటర్న్ చేయవద్దు. ఇంత కాలం ఆగి ఇప్పట్లోనే నాకు ఆ కల రావడంలో అర్థం ఏమిటి? సందేహం తీర్చడానికి ప్రయత్నించండి చాలును!"

శరీఫ్ తండ్రీ కూతుళ్ళ మొహాల్లోకి చూడసాగాడు.

2

గిరిజా ఆటోమొబైల్ షాపు ముందు ఆగాడు డిటెక్టివ్ శరీఫ్.

గంగరాజు బయటకు వెళ్ళిపోయేముందు ఈ షాపులో పనిచేసేవాడట.

అప్పట్లో రాయుడికి ఇంత పరపతీ, ఇంత ఆస్తీలేవు.

అన్నదమ్ములు ఎవరి సంపాదనను వాళ్ళు ఖర్చుపెట్టుకునేవారు.

భాగ్యలక్ష్మి అప్పటికే వితంతువుగా రాయుడివద్దకు చేరింది.

శ్యామలకు అప్పటికి పదేళ్ళు!

ఈ వివరాలు రాయుడు రాసిచ్చాడు.

శిరీష్ తల పంకించాడు. ఆటో మొబైల్ షాపులో ప్రవేశించాడు.

మేనేజర్ సగౌరవంగా ఆహ్వానించాడు.

పరిచయాలయ్యాయి.

"పది సంవత్సరాల క్రితం మీ షాపులో పని చేసిన వ్యక్తి గురించి వివరాలు కావాలి?" అన్నాడు శిరీష్.

మేనేజర్ తెల్లబోయాడు.

"ఎవరా వ్యక్తి."

"గంగరాజు."

"ఏం పని చేసేవాడు?"

"సేల్స్‌మాన్."

"సారీ సర్ గుర్తులేదు."

"రాయుడిగారి తమ్ముడు...."

మేనేజర్ ఆలోచనలోపడ్డాడు. స్టూలు ఎక్కి బీరువా మీది పాత కట్టలు దింపాడు.

వర్కర్ల జీతాల రిజిష్టరు!

నల్లగా మాసిబారిన రిజిష్టర్ తీశాడు మేనేజర్.

ఇరవై నిముషాలుగా దానితో కుస్తీపట్టాడు.

"ఎస్ గంగరాజు—వయసు 20. చేరిన అయిదేళ్ళ రెండు నెలలకు పని మానేశాడు.

"కారణం ఏం రాశారో తెలుస్తుందా?"

"స్వయం వుపాధి పథకం క్రింద కిళ్ళీకొట్టు పెట్టు కుంటానని మానేశాడు."

"ఎక్కడ పెట్టాడో...."

మేనేజర్ పెదిమ విరిచాడు.

శిరీష్ వివరాలు నోట్ చేసుకున్నాడు. అతడికి కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. షాపులోంచి బయటకు నడిచాడు.

రోడ్డు ప్రక్కనే వున్న పబ్లిక్ టెలిఫోన్ బూత్ లో ప్రవేశించాడు.

రాయుడికి టెలఫోన్ చేశాడు.

"సారీ, నాకు తెలియదు. వాడు పదేళ్ళ క్రితంవరకూ అదే షాపులో పనిచేసినట్టు నా వూహ."

"అతడి వస్తువులు ఏమైనా ఇంట్లో వున్నాయా?"

"వున్నాయి. స్టోర్ రూంలో పెట్టినట్టు గుర్తు."

"ఆల్ రైట్! ఇంటికి వస్తున్నాను!" శిరీష్ రిసీవర్ పెట్టేసి బయటకు నడిచాడు.

డాట్సన్ కారు బయలుదేరతీశాడు.

సాయంకాలంవరకూ శిరీష్ స్టోర్ రూంలో గడిపాడు.

గంగరాజు వివరాలు చాలా తెలిశాయి.

అతడు ఇంటినుండి వెళ్ళిపోయే సమయానికి నాలుగు వేల రూపాయలు ప్రోగుచేసుకున్నాడు. అతడి ట్రంకు పెట్టెలో మునిసిపాలిటీ రసీదులున్నాయి.

శిరీష్ వాటిని వరసపెట్టి పరిశీలించాడు.

నాలుగేళ్ళపాటు కిళ్ళీబడ్డీ నడిపాడు.

రాయుడికి తెలియకుండా అంతకాలం ఎలా నడిపాడో చివరకు కిళ్ళీకొట్టు అమ్మేశాడు.

అడ్రసు చూశాడు శిరీష్. కొత్తగా ఎవరో కొనుక్కున్నారు.

పావుగంటలో అతడిని కలిశాడు.

కిళ్ళీకొట్టును గంగరాజు వద్ద కొన్న వ్యక్తి ఏమీ చెప్పలేకపోయాడు.

"విజయవాడ వెళ్ళివుంటాడు సార్!" అన్నాడతను.

గంగరాజు చాలా రోజులుగా విజయవాడ వెళ్ళనున్నట్టు చెప్పేవాడట.

శిరీష్ వెనక్కి తిరిగివచ్చి రాయుడిని కలిశాడు.

3

టెలిఫోన్ గణగణలాడింది.

డిటెక్టివ్ శిరీష్ రిసీవర్ ఎత్తాడు.

అవతల రాయుడు!

"మీరొకసారి మా ఇంటికి రావాలి!" అన్నాడు రాయుడు.

"ఎందుకు?"

"మా తోటలో సిగరెట్ పీకలు కనిపించాయి."

"మీరు కాల్చినవా?"

"కాదు. నేను తోటలో తిరిగి చాల కాలమయింది. ఆ సిగరెట్ పీకలు తాజావి."

"అంటే మీరు కాల్చే 555 బ్రాండ్ సిగరెట్లన్న మాట!"

"అవును."

"మీరే ఏ నిద్రలోనో తోటలో సిగరెట్లు కాల్చి వుంటారు."

"అవి నేను కాల్చినవి కావు."

"ఎలా చెప్పగలరు?"

"నేను సిగరెట్ పీకను కిందపడవేసి కాలితో నలుపుతాను. తోటలో వున్న పీకలు నలిగిలేవు."

"ఆల్ రైట్....వస్తున్నాను!"

పావు గంటలో శిరీష్ అతడి ముందున్నాడు.

చెట్టు క్రింద సిగరెట్ పీకలు తాజావి. మొత్తం అయిదు పీకలు!

"ఎవరో చాలా సేపు వెయిట్ చేశారు!" అన్నాడు శిరీష్.

రాయుడు భయంగా చూశాడు. "అంతేకాదు శిరీష్ గారూ! నా గదిలో టేబులుమీద సిగరెట్టు మసి పడి వుంది. అంటే ఎవరో నా గదిలో తారట్లాడారు."

"రాత్రి కూడా ఫోటోలు కనిపించాయా?"

"ఆఁ! మామూలుగా. అది మాత్రం కలకాదు శిరీష్ గారూ!" చాల స్పష్టంగా తెలుసు.

శిరీష్ మేడమీది గదిలోకి నడిచాడు.

రాయుడు గది చక్కటి వెంటిలేషన్ సౌకర్యం వున్న గది!

గదిలో పాతకాలంనాటి పందిరి మంచం, డ్రెస్సింగ్ టేబులూ వున్నాయి. గదిలో ఒక ప్రక్క రాత బల్ల వుంది.

రాయుడు కదిలాడు. రాతబల్ల సొరుగు తెరిచాడు.

"ఈ సొరుగులోనే ఫోటోలు చూశాను" అంటూ బల్లమీద వ్రేలితో చూపించాడు.

సిగరెట్టు మసి!

శ్యామల కాఫీలతో వచ్చింది.

"నువ్వేం చెబుతావు శ్యామలా?" అడిగాడు శిరీష్.

"రాత్రి నాకు ఏ రెండు గంటలకో మెలుకువచ్చినట్టుంది. తోటలో ఎవరో కదులుతోన్నట్టూ, ఆకుల మీదా ఎండుపుల్లలమీద అడుగులు వేసినట్టూ చప్పుళ్ళు వచ్చాయి" అంది శ్యామల.

"లేచి తోటలోకి చూశావా?"

"లేను, భయంవేసింది!"

శిరీష్ ఆలోచనలో పడ్డాడు.

"రాయుడు గారూ! మీరు స్లీప్ వాకర్!"

రాయుడు విడ్డూరంగా చూశాడు.

"రాత్రి మీరే సిగరెట్ పీల్చుతూ తోటలో తిరిగారు. మీ తమ్ముడు మీది భ్రాంతి మిమ్మల్ని మానసిక స్థిరత్వం తప్పినవాళ్ళుగా మార్చుతోంది."

శిరీష్ తన పాంటు జేబులోంచి చెక్కు బుక్ తీశాడు.

చకచక ఎనిమిదివేల రూపాయలకు చెక్కు రాశాడు.

"శిరీష్ గారూ! ఏమిటిది?" అరిచినంత పని చేశాడు రాయుడు.

"నాకు ఖర్చులు మినహా మిగతా సొమ్ము రిటర్న్ చేస్తాను."

"ఏం?"

"మీ తమ్ముడు మనసుపడినప్పుడు ఆయనే యింటికి రాగలడు?"

"అయితే డబ్బు రిటర్న్ చేయడం దేనికి?"

తోటమాలి పరుగెత్తుకు వచ్చాడు.

"ఎవరో త్యాగరాజుగారట అయ్యగారూ! మీ కోసం వచ్చారు!" అన్నాడు తోటమాలి.

"గంగరాజు కాదు — త్యాగరాజు" శిరీష్ తలపంకించాడు.

"మీరు డబ్బు రిటర్న్ చేయవద్దు. ప్లీజ్...." రాయుడు అతడి చేతులు పట్టుకున్నాడు.

డిటెక్టివ్ శిరీష్ అంగీకారంగా తలూపి చెక్కు జేబులో పెట్టుకున్నాడు.

రాయుడివద్ద సెలవు పుచ్చుకుని బయటకు నడిచాడు.

రాయుడు డ్రాయింగ్ రూంవైపు కదిలాడు.

సోఫాలో కూర్చున్న వ్యక్తి మందహాసం చేశాడు.

"రాయుడుగారూ! గంగరాజు కోసం మీరు గంగ వెర్రులెత్తినట్టు నాకు తెలుసు!" అన్నాడు అతడు.

రాయుడు విడ్డూరంగా చూశాడు.

అతడి మొహంలో వింత ఆకర్షణ.

ఆజ్ఞాపించే కళ్ళు!

శరీరమంతా వింతగా అధికారం వున్న ధోరణి!

రాయుడు అతడి కళ్ళలోకి చూస్తూ ఉండిపోయాడు.

"డ్రాయింగ్ రూం తలుపులు మూయగలరు!"

రాయుడు నిద్రలో నడుస్తోన్నట్టు తలుపులవైపు కదిలాడు.

4

శ్యామల తన గదిలోంచి బయటకు నడిచింది. డ్రాయింగ్ రూం వైపు చూచింది.

తన తండ్రి కొత్త వ్యక్తితో మాట్లాడుతూ తలుపు మూశాడు.

అతదెవరు?

అతడికీ తన తండ్రికీ పరిచయం ఏమిటి?

వాళ్ళిద్దరికీ మధ్య అంత దాపరికాలు ఏమున్నాయి?

ఇద్దరూ గంటనుండి గుసగుసలాడుకుంటున్నారు.

నిముషాలు గడుస్తున్నాయి. అరగంట అయింది.

శ్యామల ఉత్సుకత ఆపుకోలేకపోయింది.

డ్రాయింగ్ రూంవైపు వెళ్ళింది.

అకస్మాత్తుగా తలుపులు తెరుచుకున్నాయి. తన తండ్రి.

ఆయన ఒక్కడే వున్నాడు గదిలో.

కొత్త వ్యక్తి ఏమయాడు?

ఆ దేమిటి? తన తండ్రి కళ్ళు అరమూశాడు.

ఎవరో నడిపిస్తోన్నట్టుగా నడుస్తున్నాడు. ఆయన చూపులు ఎటూ కేంద్రీకరించలేవు.

పోర్టికోవైపు వెళుతున్నాడు తండ్రి. కారును సమీపించాడు. డోర్ తెరిచాడు. డ్రయివింగ్ సీటుముందు కూర్చున్నాడు.

శ్యామల వులిక్కిపడింది.

తన తండ్రి ఈ నిద్రా స్థితిలో కారు డ్రయివ్ చేస్తాడా!

ప్రమాదం!

శ్యామల ముందుకు పరుగెత్తింది.

రాయుడు క్లచ్ నొక్కాడు. సర్రున వీల్ త్రిప్పాడు. కారు పోర్టికోలోంచి వురికింది.

గేటు మూసివుంది.

రాయుడు కారు ఆపి హారన్ కొట్టాడు.

తోటమాలి పరిగెత్తుకు వచ్చి గేటు తెరిచాడు.

కారు రోడ్డుమీదకు వురికింది. మెయిన్ రోడ్డులోకి మళ్ళింది.

"అత్తయ్యా!" గావుకేక పెట్టింది శ్యామల.

ప్రక్క గదిలోంచి భాగ్యలక్ష్మి పరుగెత్తుకు వచ్చింది.

"శ్యామూ....ఏమయింది?" అడిగింది భాగ్యలక్ష్మి.

"అత్తయ్యా.... నాన్నగారు ....కళ్ళు మూసుకుని కారు నడుపుతున్నారు. ప్రమాదం!" అరుస్తోంది శ్యామల.

"ఆపలేకపోయావా శ్యామూ....?"

"ప్రయత్నించాను .... అప్పటికే నాన్నగారు కారు స్టారుచేశారు. తెలివి వున్నట్టు గేటు దగ్గర ఆపి హారన్ కొట్టారు."

"ఇందాక శరీష్‌గారు స్లీప్ వాకింగ్ అన్నారు.... ఇదేనేమో...."

"ఏదో అయింది అత్తయ్యా! అన్నట్టు నాన్నగారి కోసం వచ్చిన వ్యక్తి ఎక్కడ?"

"అతడు చాలాసేపయింది వెళ్ళిపోయి!"

"అరె! నేను చూడలేదు!" శ్యామల టెలిఫోన్ వైపు పరిగెత్తింది. రిసీవర్ ఎత్తింది.

చకచక నంబర్ డయల్ చేసింది.

"డిటెక్టివ్ శరీష్ హియర్!" అవతల వినిపించింది.

5

నగరం వెలుపలకు వచ్చింది కారు.

చుట్టూ పచ్చటి ప్రకృతి! కనుల పండుగ చేసే దృశ్యాలు! కారు అప్ ఎక్కుతోంది. రాయుడు కళ్ళు అరమూతలు పడివున్నాయి. స్టీరింగ్ వీల్ చకచక అతడి చేతులలో తిరుగుతోంది.

కారు బ్రిడ్జి ఎక్కింది. రోడ్డు ప్రక్కన పిట్టగోడ. మలుపులో ఆగింది.

విజయవాడ 300 కి.మీ.

రాయుడు కి.మీ. రాయివైపు దీక్షగా చూడసాగాడు.

కి.మీ. రాయి ప్రక్కగా ఎవరో నిలబడి వున్నారు. అతడికి డెభ్భై సంవత్సరాల పైబడిన వయసు వుంటుంది.

పాతకాలంనాటి దుస్తులు! అక్కడక్కడా చిరిగి వున్నాయి.

రిసీవర్ అందుకుంది.

"రవీ!" అంది శ్యామల.

"తయారవుతున్నావా?" అడిగాడు రవిశంకర్.

"సారీ, రవీ! రాలేను."

"ఏం?"

"వొంట్లో కాస్త నలతగా వుంది!"

"నలతగా వుందా? ఏం? డాక్టర్‌కి చూపించావా?"

"మామూలు నలతే! రాత్రి నిద్రపట్టలేదు!"

"అదే ఎందుకట? రాత్రి భోజనం చేసివుండవ్!"

"అదేం కాదు. సుష్ఠుగా తిన్నాను. నాకు ఇష్టమైన గుత్తివంకాయ కూర!"

"డాక్టర్ దగ్గరకు వెళ్దాం సిద్ధంగా వుండు."

"నీకు చెప్పడం పొరపాటయింది!"

"ఏం?"

"ఈ మాత్రానికి డాక్టర్ ఎందుకు?"

"ఏడిశావ్....నీకు తెలియదు....వస్తాను. అన్నట్టు ఇందాక ఫోన్‌లో మాట్లాడిందెవరు?"

"మా బాబాయి నిన్ననే వచ్చారు!"

"వెరీగుడ్! కలుస్తాను కదా! పరిచయంలేదు."

"అలాగే...."

"అయిదు నిమిషాలలో వస్తాను" అవతల క్లిక్‌మంది. శ్యామల రిసీవర్ క్రెడిల్ చేసింది.

"ఎవరమ్మా రవిశంకర్?" అడిగాడు గంగరాజు.

శ్యామల బుగ్గలు ఎర్రబడ్డాయి.

"అర్థమయింది తల్లీ! నాన్నకి తెలుసా?"

"తెలుసు బాబాయ్! వచ్చే శ్రావణంలో పెళ్ళి చేయాలని అనేవారు!"

గంగరాజు కళ్ళు మెరిశాయి.

"చాల సంతోషం తల్లీ!"

"రా బాబాయ్....భోజనం చేద్దాం!"

గంగరాజు తలూపి లేచి నిలబడ్డాడు. ఇద్దరూ

వంటింట్లోకి నడిచారు.

టేబులుమీద మూడు కంచాలు సర్దింది భాగ్యలక్ష్మి.

"మరో కంచం పెట్టు అత్తయ్యా! రవి వస్తున్నాడు" అంది శ్యామల. వడ్డన పూర్తయ్యేసరికి రవిశంకర్ వచ్చాడు.

అతడిని గంగరాజుకు పరిచయం చేసింది శ్యామల.

భోజనాల తూక శ్యామల అతడితో బయలుదేరింది.

రవిశంకర్ కారు డ్రయివ్ చేశాడు.

"నిద్రపట్టక పోవడానికి ఏమిటి కారణం—విరహం కాదు గదా!" నవ్వాడు శంకర్.

అతడి చేతిని గిల్లింది శ్యామల.

"డాక్టర్ శివరాం దగ్గరకు వెళ్దామా? కృష్ణయ్య దగ్గరకు వెళ్దామా?" అడిగాడు రవిశంకర్.

"శివరాం దగ్గిరికే?"

"అదేమిటి? మా ఫామిలీ డాక్టర్ దగ్గరికా? నువ్వు ఎప్పుడూ రానంటావ్?"

"మా ఫామిలీ డాక్టర్ దగ్గరయితే బిడ్డి పాటాలి. అటు వెళ్ళలేను."

"కాలగతిలో ఎన్నో సంఘటనలు జరుగుతాయి. హితవు కాని సంఘటనలు మరచిపోవాలి!"

"ఎలా మర్చిపోగలను?"

కారు మెయిన్ రోడ్డులో పరుగెత్తుతోంది.

డాబా యింటిముందు ఆగింది.

డాక్టర్ ఖాళీగానే దొరికాడు.

శ్యామలను పరీక్ష చేశాడు.

"ఆరోగ్యంలో లోపంలేదు శ్యామలా! మనసులో దిగులు పెట్టుకోవద్దు" అన్నాడు డా॥ శివరాం.

"రాత్రంతా నిద్రలేదు డాక్టర్ గారూ! పాడి కళ్లు పడ్డాయి!"

డాక్టర్ శివరాం తలపంకించాడు.

"ఆకలి బాగా వుందా?"

"వుంది."

"అయితే నాలుగు రోజులపాటు నిద్ర మాత్రలు యిస్తాను!"

"అమ్మో....అలవాటయితే...."

"కాంపోజ్ మాత్రలు ఇస్తాను. నిద్రవేళకి ఒకటి వేసుకో. ఈ మాత్రలు అలవాటు కావు. సహజ నిద్రను పాడుచేయవు."

శ్యామల తలూపింది.

తిరుగు ప్రయాణంలో ఆమె నిట్టూర్చింది.

"ఇంతా చూస్తే కాంపోజ్ మాత్రలు నాలుగు ఇచ్చారు!" అంది.

రవిశంకర్ నవ్వాడు. "అంటే పని వున్నా లేక పోయినా ఇంజక్షన్ చేయవలసిందన్నమాట!"

శ్యామల కూడా నవ్వి వూరుకుంది.

రవిశంకర్ రోడ్డుమీదకు చూశాడు.

డాట్సన్ కారులోంచి ఎవరో చెయ్యి వూపు తున్నారు.

రవిశంకర్ కారు ఆపాడు. డాట్సన్‌లోంచి శరీఫ్ దిగాడు.

శరీఫ్ కారును సమీపించాడు.

"మీరా?" ఆశ్చర్యంగా అడిగాడు రవిశంకర్.

"ఇంతకాలమయింది. నా కారునే గుర్తుపట్టలేవా?" నవ్వాడు శరీఫ్.

శ్యామల కారు దిగి విష్ చేసింది.

"త్యాగరాజు ఆచూకీ తెలియలేదు!" అన్నాడు శిరీష్.

8

చీకటి పడుతోంది.

గంగరాజు ఇంట్లోంచి బయటపడ్డాడు. కనుచీకటిగా వుండే ప్రాంతాల్లో నడవసాగాడు. తనని ఎవరూ అనుసరించడంలేదని నమ్మకం కలిగింది.

సెంటర్లో ఆగాడు.

సైకిల్ రిక్షా బేరమాడుకున్నాడు. రిక్షా మార్కెట్ వైపు కదిలింది.

రిక్షాను కొంత దూరంలో సైకిల్ వెంటాడుతోంది. డిటెక్టివ్ శిరీష్ సైకిల్ తొక్కుతున్నాడు.

రిక్షాలో వున్న గంగరాజుకు అనుమానం రాకుండా సైకిలు వెంటాడుతోంది.

శిరీష్‌ను ఎవరూ డిటెక్టివ్ అనుకోరు.

పంచెకట్టి హాఫ్ చేతుల చొక్కా వేశాడు. తలకి పాగా చుట్టుకున్నాడు. మెడలో తావీదు. సైకిలుకు పాలబిందె కట్టుకున్నాడు.

రిక్షా బార్ ముందాగింది.

గంగరాజు రిక్షా దిగాడు. బాడుగ చెల్లించాడు. బార్‌లోకి నడిచాడు.

బార్ ఎదుట పార్కు వుంది.

పార్కులో సైకిలు ఆపాడు శిరీష్.

బార్ వైపే చూడసాగాడు.

గంగరాజు టేబులుముందు కూర్చున్నాడు. ఏవో పానీయాలు తెప్పించుకు తాగుతున్నాడు.

గంట గడిచింది.

అతడిని కలుసుకోవడానికి ఎవరూ రాలేదు.

అతడు కూడా ఎవరికోసమూ ఎదురు చూడలేదు.

తనకేం పట్టనట్టు తాగుతున్నాడు.

బిల్లు చెల్లించి బయటకు వచ్చాడు. తిరిగి ఏదో రిక్షా మాట్లాడుకున్నాడు.

శిరీష్ చటుక్కున రిక్షా వెనక్కి చేరాడు.

"రాయుడిగారి యింటికి!" అన్నాడు గంగరాజు.

రిక్షా కదిలింది.

శిరీష్ నిట్టూర్చి సైకిలువైపు నడిచాడు.

గంగరాజు భవనంలోకి నడిచాడు. జేబులోంచి సిగరెట్ పాకెట్ తీశాడు. సిగరెట్టు వెలిగించుకున్నాడు.

"శ్యా....మ....లా...." పిలిచాడు గంగరాజు.

శ్యామల తన గదిలోంచి పరుగెత్తుకు వచ్చింది.

"ఇంకా నిద్రపోలేదా?" అడిగాడు గంగరాజు.

శ్యామల ముక్కు మూసుకుంది. గుప్‌మని వాసన!

"సారీ శ్యామలా! సారీ .... నువ్వు .... సారీ...." గంగరాజు తన నోటికి అడ్డం పెట్టుకుని తన గదివైపు కదిలాడు.

"బాబాయ్...తాగి వచ్చావా?" శ్యామల గొంతులో దుఃఖం.

"అన్నయ్య గుర్తొస్తున్నాడు! శ్యామలా .... పాపిష్టి వాడ్ని" ఏడుస్తున్నాడు గంగరాజు.

శ్యామల నిట్టూర్చింది.

"ఏం తల్లీ! నిద్రపోలేదా?"

"నిద్రపోతాను బాబాయ్!"

"నిద్రపట్టడం లేదా తల్లీ!"

"లేదు బాబాయ్!"

"కాంపోజ్ వేసుకుంటున్నావా?"

"వేసుకున్నా సరే...."

"అరె....నిద్ర పట్టాలమ్మా!"

"నా అదృష్టం!" శ్యామల గొంతు వణికింది.

గంగరాజు తూలుతూ తన గదివైపు వెళ్ళాడు.

9

"శ్యామలా! నీతో ఒక విషయం మాట్లాడాలి!"

"చెప్పు అత్తయ్యా, ఏమిటా విషయం?"

"రవిశంకర్‌తో నువ్వు అంత చనువుగా తిరగకూడదు."

"అత్తయ్యా! పెళ్ళిచేసుకుంటాంగదా!"

"పెళ్ళి చేసుకో ఆలస్యం దేనికి?"

"శ్రావణం ఇంకా దూరం వుంది గదా!"

"నాన్న ఎటూ లేరు. ముహూర్తం కోసం పట్టింపు ఎవరికి వుంటుంది? బాబాయికి ముహూర్తం పట్టింపులు లేవు!"

"అప్పుడే పెళ్ళి ఏమిటిలే అత్తయ్యా!"

"అయితే అతడితో అంతవరకూ తిరగక!"

గుమ్మంలో చప్పుడయింది. రవిశంకర్ లోపలకు వస్తూ కనిపించాడు.

"పిన్నిగారేమిటో వుపదేశిస్తున్నారు!" అన్నాడు.

భాగ్యలక్ష్మి చటుక్కున లేచింది.

"పెళ్ళయేవరకూ మనిద్దరినీ ఎడంగా వుండమంటోంది" అంది శ్యామల.

"ఏనాటివో కబుర్లు చెబుతారు పిన్నిగారు!"

"అంటే!" తెల్లబోయింది భాగ్యలక్ష్మి.

రవిశంకర్ తనతో ఎన్నడూ ఇంత వ్యంగ్యంగా మాట్లాడలేదు. ఆమె మొహం ఎర్రబడింది.

శ్యామల కూడా తెల్లబోయింది.

"గవీ!" అంది.

"అవును శ్యామలా! ఇదే ప్రసక్తి మా ఇంట్లోనూ తెచ్చారు. మనకి మన హద్దులు తెలుసు. చుట్టూ చూసే వాళ్ళు గిరులు గీస్తున్నారు."

"మీ హద్దులు తెలిసినప్పుడు పెళ్ళి చేసుకోవడానికి ఏం అభ్యంతరం?" తీవ్రంగా అంది భాగ్యలక్ష్మి.

"ఆల్ రైట్! నేను రెడీ!" అరిచాడు రవిశంకర్.

"నేనూ రెడీయే, కాని.... నాన్నగారు పోయి ఇంకా పదిహేను రోజులు కాలేదు."

"అయితే ఏం తల్లీ!"

ముగ్గురూ ఆశ్చర్యంగా గుమ్మంలోకి చూశారు.

గంగరాజు గుమ్మంలో నిలబడే మాట్లాడుతున్నాడు. "మీ యిద్దరి పెళ్ళి నాన్నకు ఇష్టమే కదా! నేను పెళ్ళి పెద్దను. ఏర్పాట్లు చూస్తాను."

"ఈ స్థితిలోనా?" అంది శ్యామల. "నాకు నిద్ర పట్టడంలేదు. చిక్కి సగం అయ్యాను."

"నిద్ర మాత్రలు వాడటం లేదా?" అడిగాడు గంగరాజు.

"రోజుకు రెండు మాత్రలు!"

"నీమీద నిద్ర మాత్రలు పనిచేయవు!"

"అదేమిటి? వాటికి కూడా భేదాలు పాటించే శక్తి వుందా?"

"కొంతమంది శరీర స్థితి మాత్రకి లొంగుతుంది. కొంతమంది శరీర స్థితి వ్యతిరేకిస్తుంది!"

"అయితే నాకు నిద్రపట్టదా?"

గంగరాజు ఆలోచనలో పడ్డాడు.

"నాకు నిద్రపట్టి ఎంతో కాలమయింది!" విచారిస్తోంది శ్యామల.

"నాకూడా నా గదిలోకి రా" కదిలాడు గంగరాజు.

శ్యామల లేచింది. గంగరాజు వెంట కదిలింది.

ఇద్దరూ గంగరాజు గదిలోకి ప్రవేశించారు. తలుపులు మూతపడ్డాయి.

భాగ్యలక్ష్మి, రవి మొహాలు చూసుకున్నారు.

10

గదిలో ఎర్రలైటు వెలుగుతోంది.

"శ్యామలా!" అధికారపూర్వమైన గొంతు వినిపించింది.

శ్యామల అటు చూచింది. ఆమె తలకు వైర్లు తగిలించి వున్నాయి. ఎర్రటి లైటుకు దిగువగా నిలబడిన అతడి మొహం ఆకర్షణీయంగా వుంది. అతడి కళ్ళు ఆజ్ఞాపించేటట్టు స్ఫుటంగా వున్నాయి. శరీరంలో అధికారం వున్న హొయలు.

"నువు కొంతకాలంగా నిద్రపోవడం లేదు. అవునా?" అడిగాడు అతడు.

శ్యామల రెప్పలాడించింది.

అవును అంటే రెప్పలాడించాలి.

కాదంటే అలాగే చూస్తోండాలి.

ఈ సిగ్నల్స్ అతడే చెప్పాడు.

"కారణం నీకు తెలుసా?"

శ్యామల అలాగే చూస్తోంది.

"నీకు కిలోమీటర్ రాయి కనిపిస్తోంది. అవునా?"

"... ... ."

"నీకు కళ్ళు మూసినా తెరచినా కిలోమీటర్ రాయి

కనిపిస్తోంది. అక్కడే నీ తండ్రి మరణించాడు. అతడి ఆత్మ అక్కడే ఘోషిస్తోంది. నిన్ను చూడటానికి రమ్మంటోంది—నీ తండ్రి ఆత్మను రాతి ప్రక్కనే చూశావా?"

"నీవు పోయివుంటే ఆత్మ కనిపించేది. ఆత్మను చూడబోయి నువు నిద్ర మానావు. ఈ రాత్రికి నిద్ర పోతావు. కిలోమీటర్ రాయి కనిపిస్తుంది.

విజయవాడ 300 కి.మీ.

పసుపుపచ్చ రంగు పులిమిన రాయి నీకు కనిపించి తీరాలి. దాని ప్రక్కనే నీ తండ్రి ఆత్మ.... కారులో వెళ్ళేటప్పుడు ఏ బట్టలు వేసుకున్నాడో ఆ బట్టలతో.... నువు నా మాటను కాదనలేవు. ఆత్మను చూచితీరుతావు. నీ మనసు నా స్వాధీనంలో వుంది. నేను, ఆజ్ఞాపిస్తాను.

ఈ రాత్రికి నీ కళ్ళు మూతలుపడతాయి. కనురెప్పలు బరువుగా అవుతాయి. నిద్రపోకుండా తప్పించుకోలేవు. సొంత ఆలోచన రానివ్వవు. నీకు ప్రియమైనవాడు మీ నాన్న...."

అతడి వుపన్యాసం ధారా ప్రవాహంలాగా సాగిపోతోంది.

శ్యామలకు వినేకొద్దీ వినాలనిపిస్తోంది. అతడి మాటలు తేనెలూరుతున్నాయి, కళ్ళు కాసిస్తున్నాయి.

"కళ్ళు మూసుకో....కుర్చీలోనే నిద్రపో...." అతడు ఆదేశిస్తున్నాడో, బతిమాలుతున్నాడో .... శ్యామలకు మగతగా వుంది.

రెప్పలు బరువెక్కసాగాయి.

"గంగరాజు కూడా వెళ్తావు. అతడు చెప్పినట్టు వింటావు...."

శ్యామల నిద్రలో పడింది.

డిటెక్టివ్ శరీఫ్, అతడి మొహంలోకి చూశాడు.

"శ్యామల గంగరాజుతో వెళ్ళిందా?" ఎక్కడకు?" అడిగాడు శరీఫ్.

రవిశంకర్ సిగ్గుగా చూశాడు. "ఇద్దరూ కారులో వెళ్ళారు. అక్కడే వున్నాం నేనూ, భాగ్యలక్ష్మి. వాళ్ళు కన్నెత్తి అయినా చూడలేదు."

"అంతేకాదు, శరీఫ్‌గారూ! అన్నయ్య చేతిలో కెమెరా వుంది."

"ఆయనదా కెమేరా?"

"కాదు. రాయుడు అన్నయ్యది."

"కెమెరాతో బయలుదేరారంటే ప్రకృతి దృశ్యాల కోసం."

"మాకు చెప్పవచ్చు కదా!"

"అవును. చెప్పి బయలుదేరవచ్చు. ఇందులో పెద్ద రహస్యం దేనికి?"

"ఎటు వెళ్ళారు?"

"మేఫెయిర్ జంక్షన్ వైపు."

శరీఫ్ లేచాడు.

"నేనూ రానా?" అడిగాడు రవిశంకర్.

శరీఫ్ తలూపాడు.

ఇద్దరూ డాట్సన్‌లో బయలుదేరారు.

"గంగరాజు తీసుకువెళ్ళిన కెమెరా ఎటువంటిది?" అడిగాడు శరీఫ్.

"ఆటోమాటిక్. అప్పటికప్పుడు కలర్ పాజిటివ్స్ ఇస్తుంది!"

డిటెక్టివ్ శరీఫ్ ఆలోచనలో పడ్డాడు.

గంగరాజు పదేళ్ళుగా మాయమయ్యాడు. అన్న మరణించిన మూడురోజులకు ప్రత్యక్షమయ్యాడు. ఇంతకాలం లేని ప్రేమ ఎలా పుట్టుకొచ్చింది?

పైగా గంగరాజు గురించి రాయుడుకు కలవచ్చేది. అతడు ఇంటినుండి మాయమయేటప్పుడు ఏ వేషంతో వున్నవాడు ఆ వేషంతోనే కొన్ని ఫోటోలలోనూ, ప్రస్తుతం వున్నట్టుగా కొన్ని ఫోటోలలోనూ కనిపించాడట గంగరాజు.

అలా ఎందుకు జరిగింది? ఎలా జరిగింది?

రాయుడు తోటలో సిగరెట్టు పీకలు చూశాడు. అది అతడు కాల్చినవేనని తాను అనుమానపడ్డాడు. గంగరాజు కాల్చే సిగరెట్లు కూడా 555 బ్రాండ్ వే! ఎక్కడబడితే అక్కడ సిగరెట్టు కాల్చే అలవాటు గంగరాజుకే వుంది.

శిరీష్‌కి మరో విషయం గుర్తొచ్చింది.

గంగరాజు వచ్చిన రోజునుండే శ్యామల నిద్ర పోవడంలేదు.

డాట్సన్ కారు బ్రిడ్జిమీద పరుగులు పెడుతోంది.

శిరీష్ చూపు నిలిచిపోయింది.

విజయవాడ 300 కి.మీ రాయివద్ద గంగరాజు నిలబడ్డాడు. అతడు చకచక ఫోటో తీస్తున్నాడు. పల్లంవైపు తిరిగి వున్నాడు.

శిరీష్ చుట్టూ చూశాడు.

శ్యామల కారులో కూర్చుని వుంది. గంగరాజు నిర్లిప్తంగా ఫోటోలు తీయసాగాడు.

12

శ్యామలకు కనురెప్పలు బరువెక్కుతోన్నాయి. చాల రోజులుగా లేని నిద్ర కళ్ళమీదకు వచ్చి పడుతోంది.

తన గదిలోకి నడచివెళ్ళి దబ్బున పడుకున్నది.

ఎలా పడింది అలాగే నిద్రపోయింది. గాఢనిద్ర!

గదిలో చీకటి.

శ్యామల నిశ్చింతగా నిద్రపోతోంది.

నిద్రలో దృశ్యం కదులుతోంది. చుట్టూ పచ్చటి ప్రకృతి.

విజయవాడ 300 కి.మీ.

శ్యామల కిలోమీటర్ రాతినే చూస్తోంది. అదే రాయి. తన తండ్రితో కలసి చూచింది తాను. అప్పటికీ యిప్పటికీ ఆ రాతిలో మార్పులేదు. మార్పు వచ్చిందల్లా తమ జీవితాల్లోనే.

తన తండ్రి ప్రమాదవశాత్తూ చనిపోయాడు.

శ్యామల ఉలిక్కిపడింది. కిలోమీటర్ రాతిలో ప్రాణం వస్తోంది.

మరు నిముషంలో అక్కడ తన తండ్రి నిలబడి వున్నాడు.

"నాన్నా!" అరచింది శ్యామల.

"ఏం తల్లీ?"

"నువ్వు....నువ్వు....చనిపోలేదా?"

"లేదు తల్లీ! నీ వెంబడే వున్నాను!"

"మరి ఆ రోజు....శవం...."

"భౌతిక జీవితం అల్పమయింది తల్లీ!"

"నా దగ్గరకు వస్తావా?"

"నిన్ను రప్పించుకుంటాను!"

"ఎప్పుడు?"

"త్వరలో."

"నాకంత అదృష్టమా?"

తండ్రి నవ్వుతున్నాడు. నిలబడిన చోటునుండి కదిలాడు. రాయి అక్కడే వుంది. తండ్రి రోడ్డుమధ్యకు వచ్చాడు. చేతులూపుతున్నాడు.

శ్యామలకు తానెక్కడ వున్నదీ తెలియడంలేదు.

కాని తండ్రిచేతులు తన కళ్ళముందే వూగుతున్నాయి.

తండ్రి మొహం అదృశ్యమవుతోంది. చేతులు మాత్రమే వూగుతో కనిపిస్తున్నాయి.

దేన్నో ఆపమనో, తనని రమ్మనో....

శ్యామల వెనక్కి పడిపోయింది. చిమ్మ చీకటి!

13

మర్నాడు బ్రిడ్జి దగ్గర భాగ్యలక్ష్మి చనిపోయివుంది. రాయుడు లాగానే లోయలోకి దొర్లిపోయింది. ఆమె అక్కడికి ఎందుకు వెళ్ళిందో, ఎలా వెళ్ళిందో ఎవరికి తెలియదు.

"శ్యామలా!" పిలిచాడు శరీఫ్.

శ్యామల మౌనంగా కళ్ళెత్తి చూచింది. అతడి కళ్ళలో ఆకర్షణ.

"నిన్ను నిద్రపోతావనీ బ్రిడ్జివద్ద కిలోమీటర్ రాతి వద్ద మనిషిని చూస్తావనీ ఆజ్ఞాపించిందెవరు?"

"పేరు తెలియదు!"

"ఇల్లు తెలుసా?"

"చూపించగలను!"

శ్యామల కారులో బయలుదేరింది. మే ఫెయిర్ జంక్షన్ దాటి ఒక ఇంటిముందు కారు ఆపించింది.

శరీఫ్ ఆ ఇంట్లోకి నడిచాడు.

ఇంటి ముందు త్యాగరాజు హిప్నటిస్ట్ అని నేమ్ ప్లేట్ వుంది.

శిరీష్ కళ్ళు మెరిశాయి.

రాయుడిని బతికివుండగా హిప్నటైజ్ చేసింది యితడే!

కాలింగ్ బెల్ నొక్కాడు శిరీష్.

"ఎవరు కావాలి?" అడిగాడు తలుపు తెరచిన వ్యక్తి.

"త్యాగరాజు...." సున్నితంగా పిల్చాడు శిరీష్. ఆకర్షణీయమైన చూపు! త్యాగరాజు తడబడ్డాడు. క్షణంలో తేరుకున్నాడు.

"ఎవరు నువ్?" అరిచాడు త్యాగరాజు.

శిరీష్ తలుపు తోసుకుంటూ లోపలకు వెళ్ళాడు. చటుక్కున త్యాగరాజును ఒడిసిపట్టుకొని ముఖానికున్న మాస్కుని లాగేశాడు. అతడు గంగరాజు. నిర్ఘాంతపోయాడు గంగరాజు.

శిరీష్ చేతిలో నల్లటి పిస్తోలు మెరుస్తోంది.

అంతే!—గంగరాజు కుప్పలా కూలిపోయాడు. తన ఎత్తులు సాగనందుకు, అన్న ఆస్తిని కాజేయలేకపోయినందుకు.

—:ఐపోయింది:—